ONE PERSON CAN MAKE DIFFERENCE
B.K. YADAV FOUNDATION

# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం,
జూలై 14, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-

# కోట కన్నుమూత

**తీవ్ర అనారోగ్యం..**

**వృద్ధాప్య సమస్యలతో తెల్లవారుజామున తుదిశ్వాస**



**750కి పైగా సినిమాల్లో నటించిన శ్రీనివాసరావు విలక్షణ నటుడిగా**

**గుర్తింపు తొమ్మిదిసార్లు నంది పురస్కారాలతో గౌరవం 2015లో**

**పద్మశ్రీతో సత్కరించిన భారత ప్రభుత్వం ప్రధాని మోడీ, సిఎం రేవంత్,**

**మాజీ సిఎం కెసిఆర్ సహా ప్రముఖుల సంతాపం ఏపి సిఎం చంద్రబాబు,**

**సినీరంగ ప్రముఖుల నివాళి పలువురి కంటతడి**

**తన తిరుగులేని నటనా పటిమతో, అద్భుతమైన హావభావాలతో దశాబ్దాల పాటు తెలుగు ప్రేక్షకులను అలరించిన కోట శ్రీనివాసరావు (83) ఇక లేరు. ఆదివారం తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో హైదరాబాద్ లోని ఫిలింనగర్‌లో ఉన్న తన ఇంట్లో ఆయన తుదిశ్వాస విడిచారు. గత కొంత కాలంగా తీవ్ర అనారోగ్య, వృద్ధాప్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న ఆయన పరిస్థితి విషమించి మృతిచెందారు.**

నాలుగు దశాబ్దాల సినీ ప్రయాణంలో 750కు పైగా సినిమాల్లో ఎన్నో విలక్షణ పాత్రల్లో కోట శ్రీనివాస రావు నటించారు. విలనిజమైనా.. హాస్య పాత్రలైనా.. క్యారెక్టర్ పాత్ర అయినా.. ఆయన పాత్రలోకి ఒదిగిపోయేవారు. ఇక 1942 సంవత్సరం జులై 10న కృష్ణాజిల్లా కంకిపాడులో కోటా శ్రీనివాసరావు జన్మించారు. 1968 సంవత్సరంలో రుక్మిణిని వివాహం చేసుకున్న ఆయనకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు. కోట శ్రీనివాస రావు కుమారుడు కోట ప్రసాద్ 2010 జూన్ 21న రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.ఇక సినిమాల్లో రాక ముందు కోట శ్రీనివాసరావు స్టేట్ బ్యాంకులో ఉద్యోగం చేశారు. 1978లో ప్రాణం ఖరీదు మూవీతో సినీ రంగంలోకి అరంగ్రేటం చేశారు. తన సుదీర్ఘ సినీ ప్రయాణంలో ఆయన విలక్షణమైన పాత్రలను ఎన్నింటినో పోషించారు. తన నటనతో పాత్రలకు ప్రాణం పోసిన ఆయన తెలుగువారి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. 1999% 2004 వరకు విజయవాడ తూర్పు అసెంబ్లీ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా వ్యవహరించిన ఆయన.. అనంతరం రాజకీయాలకు దూరంగా ఉండిపోయారు. సుదీర్ఘ సినీ జీవితంలో ఆయన నటించిన చివరి సినిమా సువర్ణ సుందరి. తెలుగుతో పాటు తమిళం, హిందీ, కన్నడ, మలయాళం సినిమాల్లోనూ

(మిగతా 2వ పేజీలో)



# జాగృతి X తీన్మార్

**ఎంఎల్‌సి తీన్మార్ మల్లన్న**

**అభ్యంతరకర వ్యాఖ్యలపై భగ్గుమన్న జాగృతి కార్యకర్తలు**

**'క్యూ' న్యూస్ ఆఫీస్‌పై దాడి, విధ్వంసం.. మల్లన్న పైనా దాడికి యత్నం**

**అడ్డుకున్న గన్‌మెన్, గాల్లోకి కాల్పులు ఇరువర్గాలకు**

**చెందిన పలువురికి గాయాలు మేడిపల్లిలో ఉద్రిక్తత**

**చిచ్చురేపిన బిసి రిజర్వేషన్ల అంశం**

ఎమ్మెల్సీ కవితపై తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా జాగృతి కార్యకర్తలు మేడిపల్లిలోని క్యూ న్యూస్ ఆఫీస్‌పై ఆదివారం దాడి చేశారు. ఉదయం 11.30 గంటలకు క్యూ న్యూస్ ఆఫీస్‌కు వచ్చిన 20మంది జాగృతి కార్యకర్తలు ఒక్కసారిగి లోపలికి దూసుకువచ్చి ఎమ్మెల్సీ నవీన్‌పై దాడి చేసేందుకు యత్నించారు. వెంటనే అప్రమత్తమైన గన్‌మెన్ గాల్లోకి ఐదు రౌండ్లు కాల్పులు జరపడంతో ఓ యువకుడికి గాయాలయ్యాయి. జాగృతి కార్యకర్తల దాడిలో క్యూ న్యూస్ సిబ్బందికి గాయాలయ్యాయి. పోలీసుల కథనం ప్రకారం%ొ% ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేస్తున్న బిసి ఉద్యమంపై మార్నింగ్ న్యూస్‌లో తీన్మార్ మల్లన్న తప్పుపడుతూ అనుచిత వ్యాఖ్యలు చేశారు. మహిళా నాయకురాలిపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ జాగృతి కార్యకర్తలు క్యూ న్యూస్ కార్యాలయానికి వచ్చి ఫర్నీచర్, సిబ్బందిపై దాడి చేశారు. ఈ సమయంలో తీన్మార్ మల్లన్న కార్యాలయంలో ఉండడంతో ఆయనపై దాడి చేసేందుకు ప్రయత్నించారు. జాగృతి సభ్యులు బయటకి వెళ్లకపోతే కాల్పులు జరుపుతామని మల్లన్న గన్‌మెన్ హెచ్చరించాడు. అయినా కూడా జాగృతి కార్యకర్తలు క్యూ న్యూస్ కార్యాలయం నుంచి బయటికి వెళ్లకుండా అక్కడే ఉండి దాడి చేసేందుకు యత్నించారు. దీంతో అప్రమత్తమైన గన్‌మెన్ గాల్లోకి 5 రౌండ్ల కాల్పులు జరిపాడు. గన్‌మెన్ కాల్పుల్లో జాగృతి కార్యకర్త సాయి అనే యువకుడి చేతికి గాయాలయ్యాయి. సాయిని రామ్ నగర్‌లోని ఓ ఆస్పత్రిలో చేర్పించి చికిత్స చేయిస్తున్నారు. చేతి నుంచి బుల్లెట్ వెళ్లినట్లు వైద్యులు గుర్తించి చికిత్స చేస్తున్నారు. కాల్పుల జరగడంతో

(మిగతా 2వ పేజీలో)



## నేటి నుంచి రేషన్ కార్డుల పంపిణీ

**తుంగతుర్తి బహిరంగ సభలో కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్న సిఎం రేవంత్**

**కొత్తగా 3,58,187 రేషన్ కార్డులు జారీ**

**ప్రభుత్వంపై నెలకు రూ.95.89 కోట్ల అదనపు భారం**

## ఉజ్జయిని అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన సిఎం రేవంత్



# గాంధీ భవన్‌లో మంత్రి కొండా సురేఖ, ఉమ్మడి జిల్లా ఎంఎల్‌ఎల సమావేశం

**సమావేశంలో మంత్రి కొండా, ఎమ్మెల్యే కడియం**



హైదరాబాద్ : 'కలిసి సాగుదాం-స్థానిక సంస్థల ఎన్నికల్లో విజ యం సాది ద్దాం..' అని వరంగల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్ణయించారు. ఈ సమావేశంలో వైరి పక్షాలైన మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యేలు కడి యం శ్రీహరి, నాయని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య ప్రభృతులు ఉన్నారు. ఆదివారం గాంధీ భవన్‌లో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అధ్యక్షతన పార్టీ సంస్థాగత ఎన్నికలపై సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రులు కొండా సురేఖ, సీతక్క, జిల్లా ఎమ్మెల్యేలు, ముఖ్యనాయకులు పాల్గొన్నారు. మంత్రి కొండా దంపతులు జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీపై వివాదస్పద వ్యాఖ్యలు చేయడం, తదనంతరం ఆ ఎమ్మెల్యేలు పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్‌కు ఫిర్యాదు చేయడం తెలిసిందే. అంతేకాకుండా ఈ మొత్తం వ్యవహారం ప్రస్తుతం పార్టీ క్రమశిక్షణ కమిటీ విచారణలో ఉంది. స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీని సమాయత్తం చేయడమే కాకుండా వెంటనే పార్టీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంది. ఈ మేరకు పార్టీ ఇన్‌ఛార్జ్ మం త్రి అడ్లూరి లక్ష్మణ్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. పరస్పరం ఆరోపణలు చేసుకున్న

(మిగతా 2వ పేజీలో)



# నిరసన తెలిపితే కాల్పులా?: కవిత

**తీన్మార్ మల్లన్నను ఎమ్మెల్సీ పదవి నుంచి డిస్మిస్ చేయాలి**

**మల్లన్న వ్యాఖ్యలు ఆయనవేనా? ప్రభుత్వం చేయించిందా?.. తనపై మల్లన్న అనుచిత వ్యాఖ్యలపై ఎమ్మెల్సీ కవిత మండిపాటు**

**మల్లన్నపై మండలి చైర్మన్ గుత్తాతోపాటు పోలీసులకు ఫిర్యాదు**

**తాను మామూలు ఆడబిడ్డను కాదని.. అగ్గిరవ్వనని వ్యాఖ్య**

హైదరాబాద్ : ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తనపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. మల్లన్నపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని ఆదివారం కలిసిన కవిత.. మల్లన్న సభ్యత్వాన్ని రద్దుచేయాలని కోరారు. ఆయన వ్యాఖ్యలను ఎథిక్స్ కమిటీకి సిఫారసు చేయాలని విన్నవించారు. మల్లన్నపై డీజీపీ కార్యాలయంలో కూడా ఆమె

(మిగతా 2వ పేజీలో)

# మహిళా సాధికారతకు కట్టుబడి ఉన్నాం

**ప్రతీ నియోజకవర్గంలో మైక్రో ఇండస్ట్రీస్**

**అంబేడ్కర్ ప్రాణహిత%-%చేవెళ్ల ప్రాజెక్టును చేపడతాం**

**ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

**మంచిర్యాల జిల్లాలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**పాల్గొన్న శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహ, జూపల్లి**



లక్సెట్టిపేట: మహిళా సాధికారతకు ప్రజా ప్రభుత్వం కట్టుబ డి ఉందని, రాష్ట్రంలోని ప్రతీ నియోజక వర్గంలో మహిళల కోసం మైక్రో ఇండస్ట్రీస్ ఏర్పాటు చేసి, వారు వ్యాపారాలు చేసుకునేలా కార్యక్రమాలు చేపడతామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. ఆదివారం మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేట, దండేపల్లి, హాజీపూర్ మండలాల్లో మంత్రులు శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారా వులతో కలసి భట్టి విక్రమార్క పర్యటించారు. లక్సెట్టిపేట లో నూతనంగా నిర్మించిన 50 పడకల సామాజిక ఆస్పత్రి, కళాశాల భవనాన్ని

(మిగతా 2వ పేజీలో)

# కోట కన్నుమూత

ఆయన నటించారు. ఆయన సినీ జీవితంలో అహనా పెళ్లంట, ప్రతిఘటన, యముడికి మొగుడు, ఖైదీ నెం.786, శివ, బొబ్బిలిరాజా, యమలీల, సంతోషం, బొమ్మరిలు, అతడు, రేసుగుర్రం.. మరచిపోలేని చిత్రాలుగా నిలిచిపోయాయి.ఉత్తమ విలన్, ఉత్తమ క్యారెక్టర్ ఆర్టిస్టు, ఉత్తమ హాస్య నటుడు%ొ% ఇలా మొత్తంగా 9 సార్లు ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నుంచి నంది పురస్కారాలు అందుకున్నారు. అంతేగాకుండా ఆయన సినిమా రంగానికి చేసిన సేవలకు గాను 2015లో భారత ప్రభుత్వం నుంచి పద్మశ్రీ అవార్డును సైతం అందుకున్నారు. ఫిల్మ్‌నగర్‌లోని నివాసంలో కోట శ్రీనివాసరావు పార్థివదేహానికి పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు నివాళులు అర్పించారు. ఏపి సిఎం చంద్రబాబు నాయుడు, ఏపి డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్, దేశ మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సినీ ప్రముఖులు చిరంజీవి, వెంకటేష్, రాజమౌళి, అల్లు అరవింద్, శేఖర్ కమ్ముల, బ్రహ్మానందం, బాబుమోహన్, తనికెళ్ల భరణి తదితరులు కోట శ్రీనివాసరావు మృతదేహానికి పూలతో నివాళులర్పించారు. ఇక సినీ ప్రముఖులు, అభిమానుల కన్నీటి వీడ్కోలు మధ్య కోట శ్రీనివాసరావు అంత్యక్రియలు ముగిశాయి. ఫిల్మ్‌నగర్‌లోని ఆయన నివాసం నుంచి మహాప్రస్థానం వరకు అంతిమ యాత్ర జరిగింది. అనంతరం కుటుంబ సభ్యుల సమక్షంలో మనవడు శ్రీనివాస్ అంతిమ సంస్కారాలు చేశారు.

# జాగృతి X తీన్మార్

క్యూ న్యూస్ కార్యాలయం రక్తసిక్తంగా మారింది. జాగృతి కార్యకర్తల దాడి, కాల్పుల నేపథ్యంలో మేడిపల్లిలోని క్యూ న్యూస్ కార్యాలయం వద్ద తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. విషయం తెలుసుకున్న మల్కాజ్‌గిరి డిసిపి పద్మజా, ఎసిపి చక్రపాణి, మేడిపల్లి ఇన్‌స్పెక్టర్ సంఘటన స్థలానికి వచ్చి విచారణ చేశారు. క్లూస్ టీం వచ్చి ఆధారాలు సేకరించారు. తీన్మార్ మల్లన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మేడిపల్లి పోలీసులు తెలిపారు.

**బిసి ఉద్యమాన్ని ఆపలేరుః ఎమ్మెల్సీ నవీన్**

క్యూ న్యూస్ ఆఫీస్ పై దాడి ఘటనపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మీడియాతో మాట్లాడుతూ హత్యాయత్నాలతో బీసీ ఉద్యమాన్ని ఆపలేరని అన్నారు. ఇలాంటి దాడులకు మల్లన్న భయపడుతాడు అనుకుంటే అది మీ భ్రమే అవుతుందని విమర్శించారు. విధుల్లో ఉన్న తన గన్‌మెన్ తుపాకీ లాక్కొని క్యూ న్యూస్ సిబ్బందిపై దాడి చేశారని తెలిపారు. కల్వకుంట్ల కవిత,ఆమె కుటుంబం తమపై హత్యాయత్నానికి పాల్పడిందని, ఇక ఊరుకోం.. మీరో,మేమో తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందని హెచ్చరించారు. కంచం%ొ%–మంచం అనేది తెలంగాణలో ఊతపదం.. నేను చేసిన వ్యాఖ్యలకు ఇంకా కట్టుబడే ఉన్నానని స్పష్టం చేశారు. రౌడీల్లా తమపై దాడి చేయడమే కాకుండా మళ్లీ నామీదే కేసు పెట్టారని తెలిపారు.

# గాంధీ భవన్‌లో మంత్రి కొండా సురేఖ, ఉమ్మడి జిల్లా ఎంఎల్‌ఎల సమావేశం

మంతి కొండా సురేఖ, ఎమ్మెల్యేలు ఒకే దగ్గర కూర్చొవడం ఆసక్తి రేకిత్తించింది. అయితే పార్టీ సంస్థాగత నిర్మాణంపైనే చర్చించడం, అందరూ కలిసి ముం దుకు సాగాలని మంత్రి లక్ష్మణ్ వారికి సూచించగా, వారంతా సానుకూలంగా స్పందించారు. ఇదిలాఉండ గా సమావేశానంతరం మంత్రి కొండా సురేఖ తనను కలిసిన విలేఖరులతోఈ సమావేశం పూర్తిగా పార్టీ నిర్మాణానికి సంబంధించిందేనని చెప్పారు. పార్టీలో పరస్పర ఆరోపణలు చేసుకున్నప్పటికీ, ఆ సంగతి క్రమశిక్షణా కమిటీ పరిశీలనలో ఉందన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మన తెలంగాణ ప్రతినిధితో మాట్లాడుతూ తాను మొదటి నుంచి ఎవరి జోలికి వెళ్ళనని చెప్పారు. అనవసరంగా ఎవరైనా తనపై బురదచల్లే ప్రయత్నం చేస్తే సహించనని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ పటిష్టత, సంస్థాగత నిర్మాణంపై చర్చించామని, ఇతర విషయాలేవీ చర్చకు రాలేదన్నారు.

# నిరసన తెలిపితే కాల్పులా?: కవిత

ఫిర్యాదు చేశారు. ఆయా చోట్ల కవిత మీడియాతో మాట్లాడారు. మల్లన్న తనపై చేసిన వ్యాఖ్యలకు కోపం వచ్చి కొందరు నిరసన వ్యక్తం చేశారని, అంతమాత్రానికే ల్పులు జరిపి చంపేస్తారా? అని ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డి స్పందించి వెంటనే మల్లన్నపై చర్యలు తీసుకోవాలని, లేదంటే ఆయనతో అలా మాట్లాడించింది ప్రభుత్వమే అని భావించాల్సి ఉంటుందని స్పష్టంచేశారు. కాల్పులపై దర్యాప్తు చేయాలని డీజీపీని కోరినట్లు చెప్పారు. తాను మామూలు ఆడబిడ్డను కాదు.. అగ్గిరవ్వను అని వ్యాఖ్యానించారు. మల్లన్న వ్యాఖ్యలపై ఇప్పటివరకు ప్రభుత్వం స్పందించకపోవడం ఏంటని ప్రశ్నించారు. గత రెండేళ్లుగా బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల కోసం పోరాడుతున్నట్లు చెప్పారు. తన పోరాటం ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం దిగి వచ్చిందని కవిత అన్నారు. తనను అగౌరవ పరిచిన తీన్మార్ మల్లన్నపై బీఎన్ఎస్ 74,79 సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలని అదనపు ఐజీ రమణకుమార్‌కు వినతి పత్రం అందజేసినట్లు చెప్పారు. మల్లన్న బీసీ బిడ్డ కాబట్టి ఏది పడితే అది మాట్లాడతానంటే చెల్లదని స్పష్టంచేశారు.

**కవిత ఇంటి వద్ద భారీ బందోబస్తు**

తీన్మార్ మల్లన్న క్యూన్యూస్ కార్యాలయంపై తెలంగాణ జాగృతి కార్యకర్తలు దాడి చేసిన నేపథ్యంలో బంజారాహిల్స్ రోడ్డు నంబర్%–%14లోని కల్వకుంట్ల కవిత ఇంటి వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటుచేశారు. ఆమె ఇంటికి వెళ్లే మార్గాల్లో వెళ్లే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. సుమారు 50 మంది పోలీసులతో నాలుగు చోట్ల పికెటింగ్‌లు ఏర్పాటుచేసి భద్రతను కట్టుదిట్టం చేశారు.

# నేటి నుంచి రేషన్ కార్డుల పంపిణీ



హైదరాబాద్: పేదలకు ఆహార భద్రత కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. అర్హులైన పేదలందరికీ తెల్ల రేషన్ కార్డులను నిరంతరం అం దించే ప్రక్రియ ద్వారా ఎప్పటికప్పుడు కొత్త రేషన్ కార్డుల మం జూరుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది. ఇందులో భాగంగా సోమవారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తిలో జరిగే బహిరంగ సభలో శ్రీకారం చుట్టనున్నారు. పౌర సరఫరాల మంత్రి ఉత్త మ్ కుమార్‌రెడ్డి సమక్షంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 3,58,187 కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. దీంతో అదనంగా 15,53,074 మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరనున్నది. మొదటి దశలో సిఎం రేవంత్ రెడ్డి 2,03,156 కొత్త కార్డులు మంజూరు కార్యక్రమాన్ని నారాయణపేట జిల్లాలో ప్రారంభించిన విషయం తెలిసిందే. తుంగతుర్తి సభలో కొత్త రేషన్ కార్డుల జారీతో రాష్ట్రంలో మొత్తం రేషన్ కార్డుల సంఖ్య 89,95,282 నుంచి 95,56,625 కు చేరుకుంటుంది. లబ్ధిదారుల సంఖ్య 2,81,47,565 మంది నుంచి 3,09,30,911 మంది వరకు పెరుగుతుంది

# మహిళా సాధికారతకు కట్టుబడి ఉన్నాం

ప్రారంభించారు. దండేపల్లి మండలం రెబ్బెనపల్లిలో ఇందిరా మహిళా శక్తి సౌర విద్యుత్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. హాజీపూర్ మండలం వేంపల్లిలో ఇండస్ట్రియల్ పార్కు, ఐటీ పార్కుకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాల్లో భట్టి విక్రమార్క మాట్లాడుతూ జనాభాలో సగభాగమైన మహిళలకు గత కాంగ్రెస్ ప్రభుత్వాలు వడ్డీ లేని రుణాలు అందించగా, బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. తిరిగి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే వడ్డీ లేని రుణాల పథకాన్ని పునరుద్ధరించినట్లు తెలిపారు. 'కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని ప్రకటించినప్పుడు కొందరు అవహేళన చేశారు. కానీ మొదటి సంవత్సరంలోనే రూ.21,600 కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చాం. మహిళా సంఘాలకు సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులు కేటాయించి, ఆర్థిక స్వావలంబనకు మార్గం సుగమం చేస్తున్నాం. మహిళా సంఘాలకు రుణ సౌకర్యం కల్పించి, బస్సులు కొనుగోలు చేయించి ఆర్టీసీకి అద్దెకు ఇప్పిస్తున్నాం. క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు, ఇతర వ్యాపారాల కోసం మహిళా సంఘాలకు స్థలాలు కేటాయించాం'అని భట్టి చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో 4.50 లక్షల ఇళ్ల నిర్మాణాన్ని రూ.22,500 కోట్లతో మొదలుపెట్టామని భట్టి విక్రమార్క తెలిపారు. సంక్షేమ పథకాల కోసం రూ.55 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని పేర్కొన్నారు. గతంలో అటవీ అధికారులతో ఇబ్బందులు ఎదుర్కొన్న గిరిజనుల కోసం ఇందిరా సౌర గిరిజన వికాసం పథకం ప్రవేశపెట్టినట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ పథకం కింద ఉచిత సోలార్ పంప్‌సెట్లు, స్ప్రింక్లర్లు, డ్రిప్ ఇరిగేషన్, అవకాడో, వెదురు మొక్కలను ఉచితంగా పంపిణీ చేస్తామని చెప్పారు. బాబాసాహెబ్ అంబేడ్కర్ ప్రాణహిత%–%చేవెళ్ల ప్రాజెక్టును తిరిగి చేపడతామని డిప్యూటీ సీఎం ప్రకటించారు. ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు సాగుతున్నామ న్నారు. ఆదిలాబాద్, మంచిర్యాల జిల్లాల అభివృద్ధిపై సీఎం రేవంత్‌రెడ్డితో పాటు మంత్రివర్గం దృష్టి సారించిందని తెలిపారు.



**మంచిర్యాలలో ఐటీ, ఇండస్ట్రియల్ పార్కు**

మంచిర్యాలలో 212 ఎకరాల్లో దత్తసాయి ఇండస్ట్రియల్, ఐటీ, ఆటోనగర్ పార్కు ఏర్పాటుకు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు శంకుస్థాపన చేశారు. మొత్తం 300 ఎకరాల్లో ఈ పార్కును నిర్మించనున్నట్లు తెలిపారు. మొదటి విడతగా రూ.30 కోట్లు కేటాయించామని, ఈ ప్రాజె క్టు ద్వారా 2 వేల మందికి ఉపాధి లభిస్తుందని చెప్పారు.



## ఉజ్జయిని అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన సిఎం రేవంత్

ఉజ్జయిని అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలు సంతోషంగా జీవించాలని కోరుకున్నట్టు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం సికింద్రాబాద్‌లోని ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉదయం 11 గంటల ప్రాంతంలో దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్రం తరపున పట్టువస్త్రాలను సమర్పించారు. ఆలయ అర్చకులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి ఘనంగా సత్కరించారు. ముఖ్యమంత్రి వెంట మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, దానం నాగేందర్, ఎంపి అనిల్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రాకతో భక్తులను కాసేపు నిలుపుచేశారు. భక్తులకు అభివాదం చేసుకుంటూ అమ్మవారిని దర్శించుకొని వెళ్లిపోయిన తరువాత తిరిగి భక్తులు యదావిధిగా అమ్మవారిని దర్శించుకున్నారు.



## తిరుపతి - చర్లపల్లి మధ్య ప్రత్యేక రైళ్లు

తిరుపతి అన్నమయ్య సర్కిల్: ఆగస్టులో ప్రత్యేక రైళ్లు నడపనున్నట్టు దక్షిణమధ్య రైల్వే తెలిపింది. ప్రతి సోమ, శనివారాల్లో తిరుపతి నుంచి చర్లపల్లికి (07018), ప్రతి శుక్ర, శని వారాల్లో చర్లపల్లి నుంచి తిరుపతికి (07017) రైళ్లు అందుబాటులో ఉంటాయి. ఈ రైళ్లు మల్కాజిగిరి, కాచిగూడ, ఉందానగర్, షాద్‌న గర్, జడ్చర్ల, మహబూబ్ నగర్, వనపర్తి రోడ్, గద్వాల్, కర్నూలు సిటీ, డోన్, గుత్తి, తాడి పత్రి, ఎర్రగుంట, కడప, ఒంటిమిట్ట, రాజంపే ట, రేణిగుంట స్టేషన్లలో ఆగుతాయి. ప్రతి బుధవారం చర్లపల్లి నుంచి తిరుపతికి రైలు (07251), ప్రతి గురువారం తిరుపతి నుంచి చర్లపల్లికి రైలు (07252) రైళ్లు నడువను న్నాయి. ఈ ప్రత్యేక రైళ్లు జనగాం, కాజీపేట, వరంగల్, నెక్కొండ, మహబూబాబాద్, ఖమ్మం, విజయవాడ, తెనాలి, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, వెంకటగిరి, శ్రీకాళహస్తి, రేణిగుంట స్టేషన్ల మీదుగా రాకపోకలు సాగిస్తాయి.

# సాగర్ రెండో జోన్‌కు నీటి విడుదల నేడు

**యూటీ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న మంత్రి పొంగులేటి, కలెక్టర్ అనుదీప్**

**హాజరుకానున్న ఉప ముఖ్యమంత్రి భట్టి**

**పాలేరు వద్ద పనులు పరిశీలించిన మంత్రి పొంగులేటి**

కూసుమంచి: పాలేరు రిజర్వాయర్ నుంచి జిల్లాలోని సాగర్ ఆయకట్టు(రెండో జోన్‌కు) సోమవారం సాగునీటిని విడుదల చేస్తామని రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. పాలేరు వద్ద ఎడమ కాల్వకు చేపట్టిన యూటీ నిర్మాణ పనులను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి మంత్రి ఆదివారం రాత్రి పరిశీలించారు. సోమవారం ఉదయమే 1,300 క్యూసెక్కుల నీటి విడుదలకు ఏర్పాట్లు చేయాలని ఇరిగేషన్ డీఈఈ మాధవిని ఆదేశించారు. కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో పాటు హాజరవుతానని, ఈ మేరకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. గత సెప్టెంబర్‌లో వచ్చిన భారీ వర్షాలకు పాలేరు వద్ద ఎడమ కాల్వ యూటీ కొట్టుకుపోయిందని, ఈ ప్రాంతాన్ని అప్పట్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరిశీలించారని గుర్తు చేశారు. సీఎం సూచనలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో.. రూ.14.20 కోట్లతో శాశ్వత ప్రాతిపదికన యూటీ, కాలువ మరమ్మతులు చేపట్టామని వివరించారు. ఈ ఏడాది కృష్ణా బేసిన్‌లో వర్షాలు సమృద్ధిగా కురవడంతో.. అనుకున్న సమయానికంటే ముందే రైతులకు సాగునీరు సరఫరా చేస్తున్నామని చెప్పారు. ఆయన వెంట రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.






## సీపీఐ రాష్ట్ర మహాసభల లోగో ఆవిష్కరణ

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభల లోగోను సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్ రెడ్డి ఆవిష్కరించారు. మహాసభల ఆహ్వాన సంఘ సమావేశం హిమాయత్‌నగర్‌లోని రాజ్ బహదూర్ హాల్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ రాష్ట్ర మహాసభల సందర్భంగా సీపీఐ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి పార్టీ లక్ష్యాలను వివరిస్తూ, చందాలను సేకరించాలన్నారు. సమావేశంలో సీపీఐ జాతీయ సమితి సభ్యుడు పల్లా వెంకట్ రెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈటీ నర్సింహ, కలవేణి శంకర్, శ్రామిక మహిళా ఫోరం జాతీయ నాయకురాలు ప్రేమ్ పావని, రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘ అధ్యక్షుడు ఎండీ యూసుఫ్, ప్రధాన కార్యదర్శి ఈ. ఉమామహేశ్ తదితరులు పాల్గొన్నారు.

# టాప్ - 8 గోల్కొండ కోట

దేశంలో ఇప్పటికీ అత్యధికులకు సందర్శనకు ఇష్టమైన ప్రదేశం తాజ్‌మహల్. 2025 జనవరి - మార్చి త్రైమాసికంలో దేశీయ పర్యాటకులు అత్యధికంగా సందర్శించింది తాజ్‌నే. దాని దరిదాపుల్లో మరేవీ లేవు. దేశీయ పర్యాటకులు అత్యధికంగా సందర్శించిన టాప్ - 10 ప్రదేశాల జాబితాలో హైదరాబాద్‌లోని గోల్కొండ కోట 8వ స్థానంలో నిలిచింది.





## దివ్యాంగుల ఉద్యమ నేత పంది శ్రీనుకు డాక్టరేట్

## డాక్టరేట్ మరింత బాధ్యతను పెంచింది : డాక్టర్ పంది శ్రీను

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జులై 13.....గత 20 సంవత్సరాలుగా దివ్యాంగుల కోసం, పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం నిత్యం అందుబాటులో ఉండి పలు రకాల సేవలు అందిస్తున్న... సికింద్రాబాద్ నియోజకవర్గంలోని తార్నాక డివిజన్ రవీంద్ర నగర్ కాలనీకి చెందిన పంది శ్రీను సేవలను గుర్తించి మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వారు రోజు ఢిల్లీలో పంది శ్రీను కు డాక్టరేట్ అవార్డును అందజేసింది. ఈ సందర్భంగా డాక్టర్ పంది శ్రీను మీడియాతో మాట్లాడుతూ.... డాక్టరేట్ రావడం ఎంతో ఆనందంగా ఉందని, నేను చేసిన సేవలను గుర్తించి నాకు డాక్టరేట్ అందివ్వడం చాలా సంతోషకరమని అన్నారు. రానున్న రోజుల్లో మరింత బాధ్యతగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని ఆయన తెలిపారు. డాక్టరేట్ రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. ముఖ్యంగా దివ్యా%శీ%గుల సమాజానికి, నన్ను ప్రోత్సహిస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానని శ్రీనివాస్ అన్నారు.



## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు

## క్యాబినెట్ ఆమోదం హర్షణీయం .. ఉప్పరి శేఖర్ సగర

### సీఎం రేవంత్ రెడ్డి ని సన్మానించిన - తెలంగాణ సగర సంఘం నాయకులు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలలో, విద్య, ఉద్యోగ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వ క్యాబినెట్ ఆర్డినెన్సు తీసుకురావడానికి ఆమోదం తెలపడం పై రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపి సత్కరిస్తున్న తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర, గౌరవాధ్యక్షులు ముత్యాల హరికిషన్ సగర, ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర, సగర సంఘం నాయకులు తదితరులు



## వీరమల్ల తులసి నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ

## కార్యక్రమంలో పాల్గొన్న స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి

హయత్ నగర్ బొమ్మిడి నాగిరెడ్డి ఫంక్షన్ హాల్ లో నారాయణపూర్ వాస్తవ్యులు వీరమల్ల అంజయ్య గౌడ్-అనితల కూతురు వీరమల్ల తులసి గౌడ్ నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమానికి హాజరై చిన్నారి తులసిని ఆశీర్వదించిన స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్, స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్, వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్, దూసరి శ్రీనివాస్ గౌడ్, ఈసం యాదగిరి, తదితరులు పాల్గొన్నారు



## సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి మహంకాళి అమ్మ వారిని

## దర్శించుకున్న డిప్యూటి మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జు లై 13...

ఆషాఢ మాసం ఉజ్జయిని మహంకాళి బోనాల జాతరకు సీఎం. రేవంత్ రెడ్డి ఆదివారం హాజరై, ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వ తరఫున పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి ముఖ్యమంత్రిని ఆత్మీయంగా స్వాగత%శీ% పలికారు. అనంతరం మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ , ఇతర ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్యేలతో కలిసి బంగారు బోనం, పట్టు వస్త్రాలను అమ్మవారికి సమర్పించారు.

# పేదవాడి కంటి వెలుగు రాఘవేందర్ రెడ్డి

### - ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో ఉచిత సేవలు





కల్వకుర్తి జూలై 13 వార్త మిర్రర్ ప్రతినిధి:-సర్వేంద్రియానా౦ నయనం ప్రధానమ్ ప్రతి పేదవాడి కంటిలో వెలుగు నింపడమే లక్ష్యంగా ఐక్యత ఫౌండేషన్ ముందుకు సాగుతుందని అన్నారు. ఉచిత కంటి వైద్య శిబిరం ముగింపు సభలో విలేకరుల సమావేశంలో సుంకిరెడ్డి మాట్లాడుతూ గత పది రోజులుగా సికెఆర్ ఫంక్షన్ హాల్ లో శంకర నేత్రాలయం సహకారంతో పేద మధ్యతరగతి వారికి ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించాము కంటి సమస్యతో బాధపడుతున్న 153 మందికి చికిత్స చేయడం జరిగిందని దాదాపుగా 6000 మంది వచ్చారని 3,000 మందికి అద్దాలు పంపిణీ చేశామన్నారు. కల్వకుర్తి పట్టణంలో మూడవ కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించామని మొదటగా వెల్దండ, ఆమనగల్ లో విజయవంతంగా నిర్వహించామని కల్వకుర్తిలో మూడవ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. 4వ క్యాంపు మాడుగుల్ లో నిర్వహిస్తామని ఇక్కడ మొదటి కన్ను చికిత్స చేయించుకున్న వారు రెండో కన్ను కోసం అక్కడికి రావచ్చు అని అన్నారు. శంకర నేత్రాలయం ఇది వరకే 22 క్యాంపులు పూర్తిచేసుకుని కల్వకుర్తికి వచ్చారని గ్రామాలలో ఉండే పేదవారికి చికిత్స చేయడం కోసం 20 మంది సిబ్బంది మరియు 2 డాక్టర్లతో సహా పంపించారని ఎన్నో వేల మందికి కంటి ఆపరేషన్లు చేశారని అన్నారు. ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో చదువుకునే వారికి సహాయం చేయడంతో పాటు ఉద్యోగ అవకాశాలు వైద్య సేవల నిమిత్తం ముందడుగు వేస్తుందని పేదల సంక్షేమ అభివృదదే లక్ష్యంగా సాగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శ్రీరాములు, నరేందర్ గౌడ్, యూసుఫ్, గణేష్, రఘు, యాదయ్య, కొండల్, శేఖర్, రమేష్ నాయక్, శ్రీపతి, రాఘవేందర్, నాగిళ్ల శివ, శీను, కళ్యాణ్, మల్లేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫ్రీ మెగా మెడికల్ క్యాంపు



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని మియాపూర్ 108 డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ డివిజన్ పరిధిలోని సాయి రామ్ నగర్ కమ్యూనిటీ హాలు ,జేపీ నగర్ లో సిద్ధార్థ హాస్పిటల్స్, జెన్ హాస్పిటల్స్, పిక్సెల్ ఐ హాస్పిటల్స్ సౌజన్యంతో ఆదివారం రోజున ఉచిత మెగా మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపుకు ముఖ్య అతిదులుగా శేరిలింగంపల్లి అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే లు వి.జగదీశ్వర్ గౌడ్, ముువ్వ సత్యనారాయణ లు హాజరయ్యారు. యలమంచి ఉదయ్ కిరణ్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు గా మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ గా సేవలందిస్తూ సామాజిక సేవ పట్ల నిబద్ధతతో, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాలనే సంకల్పంతో పనిచేస్తు ప్రజల మన్ననలు అందుకుంటున్నారని వారు తెలిపారు., ఇటీవల రెండు ప్రతిష్టాత్మక జాతీయ గౌరవాలను అందుకుని మియాపూర్‌కు గర్వకారణంగా నిలిచారని తెలిపారు. యలమంచి ఉదయ్ కిరణ్ ఛారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలు ప్రజల హృదయాలను తాకుతూ, మియాపూర్ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రజల మద్దతును పొందుతున్నాయన్నారు. అటు రాజకీయ రంగంలో కూడా అందరి మన్ననలు పొందుతూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. గొప్ప పరిణామం అని,ఇంతటి గొప్ప కార్యక్రమం చేపట్టడం చాలా ఆనందంగా ఉందని నిర్వాహకులను అభినందించారు. యలమంచి ఉదయ్ కిరణ్ తన టీం సభ్యులు వారి సేవలను ఇంకా విస్తృత పరిచి మంచి పేరు తెచ్చుకోవాలి అని ఆకాంక్షించారు. ఉదయ్ కిరణ్ మాట్లాడుతు ఎంతో మంది వ్యాధిని గుర్తించలేక వైద్యానికి దూరమవుతూ అనేక రోగాల బారిన పడుతున్నారని, రోగికి వచ్చిన వ్యాధిని గుర్తించలేక హాస్పిటల్‌కి వెళ్లే స్తోమత లేక దుర్భరమైన జీవితం గడుపుతూ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని అన్నారు. అలాంటి వారి కోసం యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ముందుకు వచ్చి ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. మియాపూర్ డివిజన్ లో వివిధ రకములైన సేవా కార్యక్రమాలకి నాకు సహకరించి ప్రోత్సహిస్తున్న ముఖ్య అతిథిగా విచ్చేసిన అతిథులకు మా టీం తరుపున సాయిరాం నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయిరాం కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎంబీ షా, రోజా కలిదిండి, గోపరాజు శ్రీనివాస్ రావు, భాస్కర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, మరియు నాయకులు నల్ల సంజీవ్ రెడ్డి, వీరమల్ల వీరేందర్ గౌడ్, బాలింగ్ యాదగిరి గౌడ్, పద్మిని ప్రియదర్శిని, మన్నేపల్లి సాంబశివ రావు, మోహన్ ముదిరాజ్, మంత్రపు గంగాధర్, ఆకుల లక్ష్మణ్, శేఖర్ రెడ్డి, మహేందర్ ముదిరాజ్, డిసిసి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అభిషేక్ గౌడ్, మిరియాల ప్రీతం, రాంచందర్ గౌడ్, రవి కుమార్, శిరీష సత్తూరి, లక్ష్మి నారాయణ, శివనాగరాజు, ఎస్వీఆర్సీ మూర్తి, చౌదరి, వెంకటేశ్వర రావు, సురేష్, నరసింహ రావు, గోపాల కృష్ణ, సాంబయ్య, రాజేష్, అశోక్, ఉదయ్ ,మూర్తి, గోపి, సుబ్బు, గౌతమ్, భాగ్యలక్ష్మి, శ్రీదేవి, జయ, సత్య రెడ్డి ,బి ఎస్ ఎన్ సాయి, యాదవ్, రవి, లక్ష్మీనారాయణ, వాసు, శ్రీనివాస్, భరత్ ,రాంచందర్, బాలకృష్ణ, భరత్ పాల్గొన్నారు.

## తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్ కుమార్

# స్థానికతపై మాట్లాతున్న యుగంధర్ ఖబర్దార్



తుంగతుర్తి వార్త మిర్రర్ ప్రతినిధి....మీ నాయకుల అమ్మలు ఏ తోటలో పుట్టారో, వాళ్ళ అయ్యాలు ఏ తోటలల్లో పుట్టారో వాళ్లకు ఆయా నియోజకవర్గాలకు ఉన్న సంబంధం ఏంటో కూడా నువ్వే చెప్పు బిడ్డ యుగంధర్ అని బిఆర్ఎస్ నాయకులు దాసరి తిరుమలేష్ ఘాటుగా స్పందించారు. స్థానిక ఎమ్మెల్యే సామెల్ తన్ని ఇంటికి రావొద్దు అని అంటే నువ్వు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సంకల చేరి ఎంపీ పేరు చెప్పుకొని పబ్బం గడుపుతున్నావు, నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నావ్ఇవ్వాళా నువ్వు మాజీ ఎమ్మెల్యే కిశోర్ కుమార్ పై నీ స్థాయికి మించి అనుచిత వాక్యాలు చేస్తే పెద్దోడు అవుతాడ అని మీ కాంగ్రెస్ పార్టీ నాయకులే నవ్వుతున్నారు.గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అభివృద్ధి కి నోచుకోని తుంగతుర్తి నియోజకవర్గన్ని తెలంగాణ ఉద్యమ సాధనలో 172 కేసుల పాలు అయ్యి జైలు జీవితం గడిపిన గొప్ప నాయకుడు కిశోర్ కుమార్. ఆయన పోరాట పటిమ చూసి కెసిఆర్ తుంగతుర్తి టికెట్ ఇస్తే ప్రజల అశోస్సులతో ఎమ్మెల్యే గా గెలుపొందిన తరువాత తాను చేసిన అభివృద్ధి చూసి రెండవ సారి కూడా నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించారు. తాను రెండు సార్లు ఎమ్మెల్యే అయ్యి 6,000 కోట్ల రూపాయల పైచిలుకు అభివృద్ధి చేశారు అని 2014 కు ముందు బీటలు పారిన నేలలకు నీళ్లు ఇచ్చి పంటలు పండించిన చరిత్ర కిశోర్ కుమార్ ది, ఆయనపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే రానున్న రోజుల్లో ప్రజలే మీ బట్టలు ఊడతీసి ఊరికిస్తారు, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 15 నెలలు కాకముందే గుంట నక్కల్లా నియోజకవర్గ రక్త మాంసాలు పీక్క తింటూ వాటాలల్లో తేడాలు వచ్చి గ్రూపులుగా కొట్టుకుంటున్న నీచమైన చరిత్ర తుంగతుర్తి నియోజకవర్గం మీ కాంగ్రెస్ పార్టీది, ఇంకా మీకు కిశోర్ కుమార్ పై మాట్లాడే అర్హత ఉందా ఖబర్దార్ బిడ్డ యుగంధర్ నీ పద్ధతి మార్చుకో అని తిరుమలేష్ ఘాటుగా స్పందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువజన నాయకులు చిప్పలపల్లి నరేందర్, బిఆర్ఎస్ మండల మరియు మున్సిపాలిటీ అధ్యక్షులు పబ్బు ప్రవీణ్, జంగ శివ, మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి దాసరి నరేష్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ దాసరి నవీన్ కుమార్, సోషల్ మీడియా అన్నందాసు విద్యాసాగర్, మున్సిపాలిటీ ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి కూరెళ్ల రమేష్ తదితరులు ఉన్నారు.

# అవగాహన తోనే సైబర్ నేరాలకు అడ్డుకట్ట

### పట్టణ ఎస్సై రాజశేఖర్

మందమర్రి జులై 13: వార్త మిర్రర్ ప్రతినిధి సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించడం ద్వారానే వాటికి అడ్డుకట్ట వేయవచ్చని పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ అన్నారు పట్టణ పోలీస్ స్టేషన్లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల్లో అత్యాశ, అవగాహన లేకపోవడం వలనే సైబర్ నేరా లు పెరుగుతున్నాయన్నారు. ప్రజలు 'డిజిటల్ అరెస్ట్' అనగానే భయపడవద్దని, అలాంటి కాల్స్ వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. యువత ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల జోలికి వెళ్ళవద్దని హెచ్చరించారు. సోషల్ మీడియా ద్వారా వచ్చే అనధికారిక లింకుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాటిని క్లిక్ చేసి మోసపోవద్దని కోరారు. ఇటీవల సైబర్ నేరగాళ్లు నకిలీ పిఎం కిసాన్, ఎస్బిఐ రివార్డ్ వంటి పేర్లతో ఏపీకే ఫైల్స్ ను వాట్సాప్, టెలిగ్రామ్, ఇతర సోషల్ మీడియా ద్వారా పంపిస్తున్నారని, పొరపాటున ఇలాంటి లింక్స్ క్లిక్ చేసి అప్లికేషన్ ఇన్‌స్టాల్ చేస్తే మీ ఫోన్ హ్యాక్ అయ్యే ప్రమాదం ఉందని సూచించారు. దీని ద్వారా ఫోన్‌లోని ఓటిపిలు, బ్యాంక్ వివరాలు, వ్యక్తిగత సమాచారం సైబర్ నేరగాళ్ల ఆధీనంలోకి వెళతాయనీ, అనంతరం నేరగాళ్లు బాధితుడి వాట్సాప్ ఖాతాను హైజాక్ చేసి, అదే నకిలీ లింక్‌ను అతని కాంటాక్ట్స్‌లో ఉన్న వారందరికీ ఆటోమేటిక్‌గా పంపిస్తారని వివరించారు. తద్వారా బాధితులు ఆర్థిక నష్టాలకు, వ్యక్తిగత డేటా చోరీకి గురవుతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి నకిలీ ఏపీకే ఫైల్స్ మోసాల బారిన పడకుండా ఉండాలంటే ప్రజలు వాట్సాప్‌లో వచ్చే అనుమానాస్పద లింక్‌లను ఎట్టి పరిస్థి తుల్లోనూ క్లిక్ చేయరాదన్నారు. ప్రజలు తమ వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ వివరాలు లేదా ఓటీపీలను ఎవరితోనూ షేర్ చేయవద్దని సూచించారుప్రభుత్వ సంస్థలు, బ్యాంకులు సున్నితమైన సమాచారాన్ని ఫోన్ల ద్వారా ఎన్నడూ అడగవని ఆయన స్పష్టం చేశారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు ఎంత అవగాహన కలిగి ఉంటే, వాటిని అంత సమర్థవంతంగా అరికట్ట వచ్చున్నారు.





## బిజెపి లో పలువురు మహిళల చేరిక.

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : – ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వానికి ఆకర్షితులై తెలంగాణలో బీజేపీ ప్రభుత్వ స్థాపనే లక్ష్యంగా ఆదివారం రోజు మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు సమక్షంలో భారతి నగర్ బిజెపి సీనియర్ నాయకులు కంజర్ల కృష్ణ మూర్తి చారి ఆధ్వర్యంలో 111 డివిజన్ కు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, పార్టీ సభ్యులు అంజలి, అలివేలు, ఊర్మిళ, అనంతలక్ష్మి, సరస్వతి, నాగరాణి, అనసూయ, జహ్రాబి, విశాల్, నవీన్ లు బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. డివిజన్ లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని వారు తెలిపారు. అన్ని విధాలుగా పార్టీ కి అండగా ఉంటూ కార్యకర్తలు, నాయకులు, కార్యకర్తలు కలిసి పనిచేస్తామని కృష్ణ మూర్తి చారి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాజేందర్ చారి, సునంద, శ్రీనివాస్ చారి, సాయి వెంకట హర్ష తదితరులు పాల్గొన్నారు.



## బోనాల ఉత్సవాల్లో భాగంగా
## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన నేతి కార్ సురేష్ లాల్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూలై 13... బోనాల ఉత్సవాల్లో భాగంగా నగరంలోని మినిస్టర్స్ క్వార్టర్స్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ నివాసానికి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టిఏ సభ్యులు నేతికార్ సురేష్ లాల్ మర్యాదపూర్వకంగా కలిశారు



## ఘనంగా ఫోటో భవన్ వార్షికోత్సవ వేడుకలు

మందమర్రి జులై 13: వార్త మిర్రర్ ప్రతినిధి

పట్టణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన ఫోటో భవన్ రెండవ వార్షికోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. పట్టణంలోని ఇండియన్ గ్యాస్ గోదాం సమీపంలోని ఫోటో భవన్ లో ఆదివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఫోటో భవన్ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని అసోసి యేషన్ అధ్యక్షులు పసుల వెంకటస్వామి ఫోటో గ్రఫీ పితామహుడు లూయిస్ డాగురే జెండాను ఆవిష్కరించి ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కేకును కోసి పంపిణీ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ సభ్యులు ఐక్యంగా ఉండి అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు వడ్లకొండ కనకయ్య గౌడ్, పట్టణ కార్యదర్శి ఆడెపు అశోక్ కుమార్, ఉపాధ్యక్షులు లక్కిరెడ్డి అనిదర్ రెడ్డి, సుజిత్ నక్క పవన్, తాళ్లపల్లి రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ వలస మణిరాజ్, ప్రచార కార్యదర్శులు పసుల రవి, రామసాని సురేందర్, కేశవేణి హరికృష్ణ, జూపాక సది, గౌరవ సలహాదారులు నక్క తిరుపతి, ఎంవి సత్యనారాయణ, జాడి ముకుందం,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుపతి, ఇన్చార్జి నూనె సురేష్, లతో పాటు జిల్లా, రాష్ట్ర, మండల నాయకులు పాల్గొన్నారు



## ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని
## దర్శించుకున్న మాజీ మేయర్ బండ కార్తిక రెడ్డి దంపతులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జు లై 13... శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల పండుగ సందర్భంగా మాజీ మేయర్ బండ కార్తిక చంద్రా రెడ్డి, రాష్ట్ర బీజేపీ నాయకులు, బండ చంద్ర రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. బండ చంద్రారెడ్డి దంపతులతోపాటు సికింద్రాబాద్ కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా సెక్రెటరీ మల్లి కంటి వీరన్న, రజక సెల్ రాష్ట్ర నాయకులు కొన్నే సంపత్ తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే మార్నింగ్ వాక్

### -రాష్ట్ర కార్మిక,మైనింగ్ శాఖ.మంత్రి వివేక్ వెంకటస్వామి-

మందమర్రి జులై 13: వార్త మిర్రర్ ప్రతినిధి

పట్టణంలోని వివిధ వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకే మార్నింగ్ వాక్ కార్యక్రమం చేపట్టడం జరిగిందని రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. పట్టణంలోని 23వ వార్డు బురుదగూడెంలో మార్నింగ్ వాక్ లో బాగంగా ఆదివారం వార్డులో పర్యటించి కాలనీల్లో నెలకొన్నసమస్యలు ప్రజలను అడిగి తెలుసు కున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. చెన్నూరు నియోజక వర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి రాష్ట్రంలోనే ఆదర్శ నియోజక వర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. పట్టణంలో వివిధ వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించి పారిశుద్ధం మెరుగు పరచాలని అధికారులను సూచించారు. ఈ సందర్భంగా బురదగూడెం వాసులు వార్డుల్లో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మంత్రి దృష్టికి తీసుకురాగా అధికారు ల తీరు పై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. కాలనీలో సమస్యలు వెంటనే పరిష్కరించి మౌళిక వసతులు కల్పించాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉన్నందున



కాలనీలలో పారిశుద్ధం మెరుగు పరచాలని అధికారులకు సూచించారు.పట్టణంలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టిన కాంట్రాక్టర్లు పనులను సకాలంలో పూర్తి చేయాలని లేకుంటే సంబంధిత కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్, రెవెన్యూ అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# వరంగల్.లో ఆటపాటలతో. అల్లరించిన సంస్థాన్ విద్యార్థులు

సంస్థాన్ నారాయణపురం జూలై 13:( వార్త మిర్రర్ ) తెలంగాణ సంస్కృతి సాహితీ జాతీయ పురస్కర వారోత్సవాల సందర్భంగా వరంగల్ ప్రెస్ క్లబ్ లో జరిగినటువంటి కార్యక్రమానికి సమస్త నారాయణపురం విద్యార్థులు కళా ప్రదర్శన ద్వారా తన యొక్క నైపుణ్యాన్ని కనబరిచారు భరతనాట్యం కూచిపూడి కోలాటం జానపద గేయాలతో ప్రతి ఒక్కరి ఉత్సాహంతో మైమరిపించారు అనంతరం తెలంగాణ సంస్కృతి సాహితీ వేదిక వ్యవస్థాపకులు గౌరీ శంకర్ నాయకత్వంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత కళాకారులను ప్రోత్సహిస్తూ వారికి ప్రశంస పత్రం ఫీల్డ్. అందించడం జరిగిందిమట్టిలో ఉన్న మాణిక్యాన్ని వెలుగు తీసేందుకు కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు కార్యక్రమంలో డ్యాన్స్ మాస్టర్ రేవనపల్లి నరేష్ ఆధ్వర్యంలో వివిధ రకాల కళా ప్రదర్శనలతో వరంగల్ జిల్లా పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు డ్యాన్స్ మాస్టర్స్ శివ పావని రేవనపల్లి నరేష్ గార్ల బృందం ఆటపాటలతో నిర్వహించడం జరిగింది ఈదులకంటి ఉన్విత



అలిసేరు ఉజ్వల పోచంపల్లి రమ్యశ్రీ చిలివేరు అక్షయ చిలువేరు అలోక కల్లెట్ల భవ్య శ్రీ గొల్లూరి శివ సాయి ఈదులకంటి వర్షిత్ ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆర్ బి రాములు గణం నరసింహ తదితరులు పాల్గొనడం జరిగింది

# 42 శాతం బీసీ రిజర్వేషనల్ల ఆర్డినెన్స్ అమలుపై ముఖ్యమంత్రి రోడ్ మ్యాప్ ప్రకటించాలి

### 42% రిజర్వేషన్లు అమలయ్యేవరకు
### విశ్రమించేది లేదు, రాష్ట్ర ప్రభుత్వాన్ని నమ్మలేము...
### దాసు సురేష్ వ్యవస్థాపక అధ్యక్షులు, బీసీ రాజ్యాధికార సమితి....

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి....జోగులాంబ గద్వాల జిల్లా బీసీ ముఖ్య నాయకుల మరియు కార్యకర్తల సమావేశం హరిత హోటల్ గద్వాల పట్టణం నందు గద్వాల మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి అక్కల రమాసాయిబాబా నేత్రుత్వంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు దాసు సురేష్ హాజరయ్యారు. బిసి రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో కొనసాగుతున్న కోటి మంది బీసీ కార్యకర్తల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లా బీసీ నాయకులతో ప్రారంభించారు. తదనంతరం ఏర్పాటు చేసిన బీసీ ముఖ్య నాయకుల రౌండ్ టేబుల్ సమావేశంలో దాసు సురేష్ స్థానిక బీసీ నాయకులు వెల్లడించిన పలు బీసీ నాయకత్వ నిర్మాణ సమస్యలపై చర్చించారు. రౌండ్ టేబుల్ సమావేశంలో దాసు సురేశ్ మీడియా తో మాట్లాడుతూ రాష్ట్ర క్యాబినెట్ అనుకూల నిర్ణయంతో రాష్ట్రంలో బీసీ రాజ్యాధికార ఉద్యమం ఊపందుకున్నదని తెలిపారు. ఇల్లు అలకగానే పండుగ కాదనీ ఆర్డినెన్స్ ఇచ్చినంత మాత్రాన 42% రిజర్వేషన్లు అమలు అయినట్టు కాదనీ వెల్లడించారు..42 శాతం బీసీ రిజర్వేషనల్ల ఆర్డినెన్స్ అమలుపై ముఖ్యమంత్రి రోడ్ మ్యాప్ ప్రకటించాలని డిమాండ్ చేశారు..42% రిజర్వేషన్లు అమలయ్యేవరకు విశ్రమించేది లేదనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని నమ్మేది లేదు అని స్పష్టపరచారు..42% రిజర్వేషన్లతో స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ వెలుపడితేనే కానీ రేవంత్ రెడ్డిని నమ్మలేము అని అన్నారు.జోగులాంబ గద్వాల జిల్లాలో నడిగడ్డ బీసీ బిడ్డలు తీవ్ర వివక్షకు లోనవుతున్నారనీ ఎన్ని అడ్డంకులు సృష్టించినా తెలంగాణ రాష్ట్రంలో రానున్నది బీసీల



రాజ్యమే అని వెల్లడించారు..బీసీలు కోరుకుంటున్నది సమాన అవకాశాలతో కూడిన ఆత్మగౌరవమనీ ఈ ప్రయాణంలో ఎవ్వరి అవకాశాలకూ గండి కొట్టే ఉద్దేశం తమకు లేదని తేల్చిచెప్పారు. బీసీ రాజ్యాధికార సమితి ఆర్గనైజింగ్ సెక్రటరీ గండి వీరేందర్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మొన్నటి క్యాబినెట్ సమావేశంలో 42% రేజర్వేషన్ల అమలుకై ఆర్డినెన్స్ తీసుకువస్తామనటం శుభసూచకమనీ ఇది ఏ పార్టీ గొప్పతనం కాదనీ తమ సుదీర్ఘ పోరాట ఫలితమేనని తేల్చి చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాల నాగరాజు,దుమా వీరన్న,గంజి వెంకటేశ్వర్లు ,సీనియర్ బీసీ నాయకులు గంజి శ్రీనివాస్ , బీసీ రాజ్యాధికార సమితి తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల కమిటీ కన్వీనర్ రాచర్ల రాములు, రాష్ట్ర యువజన నాయకులు మడత కిషోర్, పొడకంటి సాయి, సట్ల ప్రభాకర్, వంగ రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ జిల్లా 23వ మహాసభలను జయప్రదం చేయండి

### వలమల్ల ఆంజనేయులు సిపిఐ పట్టణ కార్యదర్శి

దేవరకొండ జూలై 13 వార్త మిర్రర్ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ )నల్లగొండ జిల్లా 23వ మహాసభ కామ్రేడ్ మందడి నర్సింహ్మారెడ్డి ప్రాంగణం సాయిరమ్య ఫంక్షన్ హాల్ ముదిగొండ రోడ్డు దేవరకొండలో ఈనెల 15న జరిగే మహాసభను జయప్రదం చేయాలనీ సిపిఐ పట్టణ కార్యదర్శి వలమల్ల ఆంజనేయులు పిలుపునిచ్చారు ఆదివారం నాడు పల్లా పర్వత్ రెడ్డి భవన్ లో జరిగిన పట్టణ శాఖ కార్యదర్శుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 1925 డిసెంబర్ 26వ తేదీన భారతదేశంలో ఆవిర్భవించి, ఈ సంవత్సరం 100 సంవత్సరంలో ప్రవేశించి శత జయంతి ఉత్సవాలను జరుపుకుంటుంది. దేశ స్వాతంత్ర పోరాటంలోనూ, బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా సాగించిన పోరాటంలో అనేక నిర్బంధాలు, పార్టీ నిషేధాన్ని ఎదుర్కొంది. నాటి నుండి నేటి వరకు ప్రజా సమస్యల పరిష్కారము కోసం దేశ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిరంతరం రాజీలేని సమరశీల పోరాటాలు నిర్వహిస్తుంది. ఆనాడు దేశ స్వాతంత్రం కోసం బ్రిటిష్ పాలన నుండి దేశానికి విముక్తి కోసం సమరశీల పోరాటాలు నిర్వహించి దేశానికి స్వాతంత్రం సాధించడంలో అగ్రభాగాన నిలిచింది సిపిఐ. స్వాతంత్ర్య అనంతరం భూసంస్కరణ అమలు కోసం దేశవ్యాపితంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించింది. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా రజాకార్లకు, జాగీర్దార్లకు, దొరల, భూస్వామ్య దోపిడీ, ఫ్యూడల్ వ్యవస్థకు వ్యతిరేకంగా సాయుధ రైతాంగ పోరాటం ద్వారా దున్నే వానికే భూమి కావాలని ఉద్యమించి లక్షలాది ఎకరాల భూమిని నిరుపేదలకు పంచిన చరిత్ర సిపిఐది. ఈ పోరాటంలో 4500 మందికి పైగా కమ్యూనిస్టు కార్యకర్తలు, నాయకులు రక్త తర్పణతో ఆత్మబలిదానమయ్యారని. స్వాతంత్ర్యానంతరం సామ్రాజ్యవాద, పెట్టబడిదారీ, భూస్వామ్యవ్యవస్థకు వ్యతిరేకంగా కార్మిక కర్షకుల ప్రయోజనాల కోసం అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తుందని .నిత్యవసర సరుకులు ధరలను అదుపు చేయకుండా పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలు పెంచి సామాన్య ప్రజలపై




మోయలేని భారం వేస్తున్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడం కోసం బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా, కార్మిక, రైతంగ వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాల్సిన అవసరం ఉన్నది. రాష్ట్రలో అధికారంలోనికి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో అనేక వాగ్దానాలు చేసింది. నల్లగొండ జిల్లాకు శాశ్వత కరువు నివారణలో భాగంగా చేపట్టిన ఎస్ఎల్బిసి సొరంగ నిర్మాణం, డిండి ఎత్తిపోతల పథకం, మైనర్ ఇరిగేషన్ పథకాలకు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిధులు కేటాయించకుండా పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. వీటిని ప్రస్తుత ప్రభుత్వం త్వరగా పూర్తి చేయుటకు అధిక నిధులు కేటాయించి పనులు వెంటనే పూర్తి చేయాలి. జిల్లాలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు పోరాట కార్యక్రమాన్ని ఈ మహాసభలో రూపొందించుకోవడం జరుగుతుందని అయన అన్నారు ఈ సమావేశం పట్టణ సహాయ కార్యదర్శి జూలూరి జ్యోతిబస్ అధ్యక్షతన జరిగిందిఈ సమావేశంలో మండల కార్యవర్గ సభ్యులు జూలూరి వెంకట్రాములు,శాఖ కార్యదర్శులు తోటపల్లి నాగేష్, ఎండి మైనొద్దీన్, కందుకూరి శ్రీను, అలామోని మల్లయ్య,పగిల్లా బుచ్చయ్య, లింగంపల్లి వెంకటయ్య,పర్వతం వెంకటద్రి, తదితరులు పాల్గొన్నారు.

# కవితక్కపై అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన ఎస్సీ సెల్

దేవరకొండ జూలై 13 వార్త మిర్రర్ :ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పై మాట్లాడిన మాటను వెనక్కి తీసుకొని కవితక్కకు క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ ఎస్సీ సెల్ చందంపేట మండల అధ్యక్షులు తరి గోవర్ధన్ హెచ్చరించారు.మాట్లాడే ముందు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని బీసీ వాళ్లకు 42% రిజర్వేషన్ కావాలని పోరాటం చేస్తుంటే వారికి మద్దతిచ్చిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత గారు 42% రిజర్వేషన్ బీసీలకు అసెంబ్లీలో తీర్మానం చేసినందున ఆమె బీసీల పట్ల సెలబ్రేషన్ చేస్తుంటే తీన్మార్ మల్లన్న కవితక్క గురించి అనుచిత వాక్యాలు మాట్లాడుతుంటే కవితక్క వీరాభిమానులు తెలంగాణలో చూస్తూ ఊరుకోరు కవితక్కకు క్షమాపణ చెప్పకపోతే మల్లన్న ఇంకా తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లిన పరిణామాలు తప్పవు అని తెలియజేయడం జరిగింది కావున నీ తప్పును సరిదిద్దుకోవాలంటే కవితక్కకు క్షమాపణ చెప్పి తీరాల్సిందే అని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో చందంపేట బిఆర్ఎస్ యువ నాయకులు అందుగుల సైదులు కొమ్ము ఉదయ్ చాట్ల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# అవార్డ్ అందుకున్న బత్తుల సరిత

మందమర్రి జులై 13: వార్త మిర్రర్ ప్రతినిధి



తెలుగు సంస్కృతి సాహితీ సేవా ట్రస్ట్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉత్తమ సామాజిక సేవ డాక్టరేట్ అవార్డు అందుకున్నారు పట్టణానికి చెందిన బత్తుల సరిత.ఆదివారం సంస్థ ఆధ్వర్యంలో వరంగల్ లో నిర్వహించిన కార్యక్రమం లో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టిందుకు గాను సరితకు డాక్టరేట్ అందించడం జరిగిందన్నారు.ఇదిలా ఉండగా తెలుగు సాంస్కృతి సాహితి సేవా ట్రస్ట్ సంస్థ అధినేత డాక్టర్ మాచవరం గౌరీ శంకర్, బట్టు శ్రీనివాసులు ఆధ్వర్యం లో ఈ అవార్డును అందుకోవడం సంతోషకరంగా ఉందని ఆమె అన్నారు. కాగా అవార్డు అందుకున్న సరితను పలువురుపట్టణప్రముఖులుబంధుమిత్రులు అవినందించారు.

## హెచ్డిఎఫ్సి బ్యాంక్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు



సంస్థాన్ నారాయణపూర్ జూలై 13 :( వార్త మిర్రర్ ) నారాయణపూర్ మండల కేంద్రంలో కామన్ సర్వీస్ సెంటర్ హెచ్డిఎఫ్సి బ్యాంక్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని గ్లోబల్ కంటి ఆసుపత్రి చౌటుప్పల్ సౌజన్యంతో రేపు ఉదయం 8 గంటలకు నిర్వహించబడుతుందని సెంటర్ నిర్వాహకులు సిలివేరు సైదులు ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగినది ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరూ ఈ యొక్క ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఉపయోగించుకోవాలని కంటి పరీక్షలు చేయించుకోవాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగినది.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సీఎం చారిత్రాత్మక నిర్ణయం

### టీపీసీసీ మీడియా అండ్ కమ్యూనికేషన్స్ జిల్లా కన్వీనర్ నర్ర బాలు



దేవరకొండ జూలై 13 వార్త మిర్రర్ :తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులాలకు 42% రిజర్వేషన్లు అమలు చేస్తామని అసెంబ్లీలో తీర్మానించి, మంత్రివర్గం ఆమోదం తెలిపిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి గారికే దక్కుతుందని టిపిసిసి మీడియా అండ్ కమ్యూనికేషన్స్ జిల్లా కన్వీనర్ నర్రబాలు స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పన కోసం పంచాయతీరాజ్ చట్టాన్ని సవరిస్తూ ఆర్డినెన్స్ తీసుకురావాలని రాష్ట్ర మంత్రివర్గం తీర్మానించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.రాబోయే ఎన్నికల్లో మహిళలకు 60 శాతం సీట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించడం హర్షణీయమన్నారు, బీసీ బిల్లుకు చట్టబద్ధత కల్పించడం ప్రభుత్వం విశేష కృషిని చేస్తుందని చెప్పారు. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా పిటీషన్ వేసే వారిని, వేయించే వారందరినీ సామాజిక బహిష్కరణ చేయాలని, మా బీసీ బిడ్డలమంతా రిజర్వేషన్ల కు రక్షణ కవచంలా ఉండి కాపాడుకుంటామని ఆయన అన్నారు.



## మహంకాళి అమ్మవారి

## బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... జూలై 1 3 ... మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడ, మంకాళ, ఇమామ్గూడ తదితర ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించబడిన మహంకాళి అమ్మవారి బోనాల జాతరల్లో పాల్గొన్న మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి భక్తులతో కలిసి అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా స్థానికులతో మమేకమై సంబరాల్లో పాల్గొనారు ఆమె, ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక విలువలకు బోనాలు ప్రతీకగా నిలుస్తాయని అన్నారు.ఈ కార్యక్రమం లొ నాయకులు భక్తులు భారీగా పాల్గొన్నారు



## ఆది పోచమ్మ తల్లి దీవెనలు

## ప్రజలందరిపై ఉండాలి శ్రీరాములు అందెల

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... జూలై 1 3 ... మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని నాదర్గుల్ గ్రామంలో కాసు బాగ్ రైతులు నిర్వహించినటువంటి ఆది పోచమ్మ తల్లి బోనాల ఉత్సవానికి లిబిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు హాజరై గ్రామస్తులు మరియు రైతులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కార్పొరేషన్ లోని మల్లికార్జున నగర్ లో నిర్వహించినటువంటి బోనాల ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ ఆ శక్తి స్వరూపిణి కరుణాకటాక్షం మహేశ్వరం నియోజకవర్గ ప్రజలందరిపై ప్రసరించాలని ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పోరెడ్డి జగన్ మోహన్ రెడ్డి, మంత్రి మహేష్, తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ బిజెపి అధ్యక్షుడు రచ్చ లక్ష్మణ్, మర్రి ప్రభాకర్ రెడ్డి, శశిధర్ రావు, రంగారెడ్డి జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు చింతల రాఘవేందర్ ముదిరాజ్, పోరెడ్డి నితిన్ రెడ్డి, సామ నిషికాంత్ రెడ్డి, మనీష్ ముదిరాజ్, జెడి పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ దారుల సన్నాహక సమ్మేను విజయవంతం చేయండి

### ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి



ప్రత్యేక ప్రతినిధి (వార్త మిర్రర్ ) జూలై 13 : ఎం ఆర్ పి ఎస్ ,వి హెచ్ పి ఎస్ ,ఆసరా పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితివ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిథిగాజులై 22 న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం లో జరిగే పెన్షన్ దారుల సన్నాహక గర్జనను విజయవంతం చేయండిఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,వి హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి లోడి ధనుంజయ్య గౌడ్ యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంఆత్మకూర్ (యం ) మండలం పల్లెర్ల గ్రామంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి ,ఆసరా పెన్షన్ దారుల పోరాట సమితి సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం నాయకులు దండు గోపాల్, జానకి ల అధ్యక్షతన జరిగింది.ముఖ్య అతిథిగాఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎంపీ ఎస్ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, జిల్లా కార్యదర్శి లోడి ధనుంజయ్య గౌడ్ లు పాల్గొని మాట్లాడుతూ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులు వృద్దులు, వితంతువులు, వికలాంగులు,మరియు అన్ని రకాలైన ఆసరా పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేస్తూజులై 22 న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం లో నిర్వహించ తలపెట్టిన ఛలో పెన్షన్ దారుల జిల్లా సన్నాహక గర్జనకు పెన్షన్ దారులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ తెలుగు రాష్ట్రాల్లో పెన్షన్ లు పెరగడం వికలాంగుల హక్కుల పోరాటసమితి,ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పోరాటాల ఫలితమే అని,వికలాంగులను ఇంటి వాళ్లే భారంగా భావించి దూరం పెట్టిన వారికి భరోసా గా నేను ఉంటా అని మంద కృష్ణ మాదిగ పెన్షన్ పెరగాలని పోరాటం చేసిన గొప్ప నేత అని, పెన్షన్ లను పెంచాలని ప్రభుత్వం ఇచ్చిన మాట ను నిలబెట్టుకోవాలని మానవతా కోణం లో ఆసరా లేని వారికి అండగా నిలవాలని వారు అన్నారు.ఆగస్టు 13 గర్జన విజయవంతానికి సన్నహాకంగా జులై 22 న జనగామ జిల్లా లో జరిగే జిల్లా సభ కు వృద్దులు వితంతులు వికలాంగులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రతి మానవతా వాది ఈ మానవీయ పోరాటానికి అండగా నిలవాలని వారు అన్నారు.నూతనంగా వృద్ధుల, వితంతువుల ఆసరా పెన్షన్ దారుల పోరాట సమితి నూతన కమిటీలు ఎన్నుకోవడం జరిగింది.కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు,ఎం.ఎస్.పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,జిల్లా కార్యదర్శి లోడి ధనుంజయ్య గౌడ్,ఆసరా పెన్షన్ దారుల సంఘం నాయకులుదండు గోపాల్ ముదిరాజ్, ఆంబోజు జానకి, దండు యాదగిరి ముదిరాజ్,సంగి యాదమ్మ, ఏనుగు సత్తి రెడ్డి,కోడిత్యాల జనార్ధన్ గుప్త,ఏలూరి సిద్ధిరాములు,ఏనూగు లక్ష్మా రెడ్డి,వస్తుపుల సోమయ్య మాదిగ,జమ్ముల నర్సిరెడ్డి,మద్దికుంట గోపాల్, తాడూరి సాయిలు, సీనియర్ నాయకులు మందుల లింగ స్వామి మాదిగ,మేడి రామ్ లక్ష్మణ్ మాదిగ పాల్గొన్నారు.

# మళ్లీ పహల్గామ్ బాట పట్టిన పర్యాటకులు.. లోయలో టూరిస్టుల సందడి

### - ముష్కరులు సృష్టించిన నరమేధం

### ఈ ప్రాంతానికి రాంగనే గుర్తొచ్చింది... వంగూరి లక్ష్మణ్ యాదవ్



హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి



జమ్ము కశ్మీర్‌లోని ప్రముఖ పర్యాటక ప్రాంతం పెహల్‌గామ్ లో గల మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన బైసరాన్ వ్యాలీలో ఉగ్రదాడి జరిగిన విషయం తెలిసిందే. ఈ దాడితో దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ముష్కరులు సృష్టించిన నరమేధంలో 26 మంది బలయ్యారు. అయితే, ఈ దాడి తర్వాత జనం ఆ ప్లేస్‌కు వెళ్లేందుకు కాస్త వెనకడుగు వేసినప్పటికీ.. మళ్లీ పెహల్‌గామ్‌కు వెళ్లేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఈ క్రమంలో ఆ ప్రాంతానికి పర్యాటకులు క్యూ కడుతున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం వాస్తవ్యులు వంగూరి లక్ష్మణ్ సాగర్ మిత్రబృందం జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ సందర్శనానికి వెళ్లారు ఈ సందర్భంగా వంగూరి లక్ష్మణ్ సాగర్ మాట్లాడుతూ కాశ్మీర్‌లోని పహల్గామ్ ఖచ్చితంగా పర్యాటకుల పర్యటన ఎందుకంటే ఈ ప్రదేశం అంత అందంగా ఉంటుంది. పైన్ అడవులు, రాళ్ల మీదుగా ప్రవహించే స్వచ్ఛమైన నది నీరు, పచ్చని గడ్డి భూములు, చుట్టూ ఉన్న ఎత్తైన పర్వతాలతో ప్రకృతి ప్రేమికుల హృదయాన్ని దోచుకుంటాయి తెలిపారు



## వనపర్తి జిల్లా సగర సంఘం అధ్యక్షులుగా మోడల తిరుపతయ్య ఎన్నిక.!

### ఎన్నికలకు హాజరైన రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి

తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా నూతన సగర సంఘం ఎన్నికలు నిర్వహించారు, ఎన్నికల్లో వనపర్తి జిల్లా సగర సంఘం అధ్యక్షుడిగా మోడల తిరుపతయ్య సగర ఎన్నికయ్యారు, ప్రధాన కార్యదర్శిగా గొబ్బూరి చంద్రయుడు సగర, కోశాధికారిగా గుంటి సత్యం సాగర ఎన్నికయ్యారు వారికి తెలంగాణ రాష్ట్ర సగర సంఘం, తెలంగాణ రాష్ట్ర యువజన సంఘం, తెలంగాణ రాష్ట్ర మహిళా సగర సంఘం నాయకులు వారికి ఆర్థిక శుభాకాంక్షలు తెలిపారు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో సగరుల ఐక్యతకు కృషి చేయాలని వారికి విద్యా ఉద్యోగ పలు కార్మిక సమస్యల పై మీ సేవలందించాలని తెలిపారు,



## కేంద్రం నుంచి రావాల్సిన ఆర్థిక సంఘం నిధులను నిలిపివేసింది...

## రాష్ట్రం కూడా నిధులు విడుదల చేయకపోతే ఎలా.

### గ్రామ పంచాయతీలా అభివృద్ధికి నిధులు విడుదల చేయాలి.... డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి: రాష్ట్రంలోని గ్రామపంచాయతీలు, మండల జిల్లా పరిషత్తుల పాలకవర్గాల పదవీకాలం ముగియడంతో కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన ఆర్థిక సంఘం నిధులను నిలిపి వేసింది, రాష్ట్ర ప్రభుత్వం కూడా స్థానిక సంస్థలకు నిధులు ఇచ్చే పరిస్థితిలో లేకపోవడంతో గడిచిన 19 నెలలుగా పల్లెల్లో పాలన అస్తవ్యస్తంగా మారిందని అన్నారు, వీధి లైట్లు వెలగడం లేదు, గత ప్రభుత్వంలు ఇచ్చిన ట్రాక్టర్లకు డీజిల్ కూడా పోసే పరిస్థితి లేదన్నారు, హరితహారం, ప్రకృతి వనాలు ఎండిపోతున్నాయని తెలిపారు, వైకుంఠధామాలు, గత ప్రభుత్వంలోని క్రీడా ప్రాగణాలు కూడా వాడేందుకు ప్రభుత్వం వెనుకడిగేసిందని అన్నారు,గ్రామ పంచాయతీ కార్యదర్శులు అత్యవసర పనుల కోసం ఖర్చు చేసి అప్పుల పాలవుతున్నారని, ఆవేదన వ్యక్తం చేశారు సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించిన నిర్వహించకపోయినా రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల అభివృద్ధికి తక్షణమే నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు బిఆర్ఎస్ జిల్లా నాయకులు సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

## క్యూ న్యూస్ ఆఫీస్ పై దాడిని తీవ్రంగా ఖండించిన

## రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య సంతోష్ నాయక్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : క్యూ న్యూస్ ఆఫీస్ లో జాగృతి కార్యకర్తలు అధిక సంఖ్యలో వచ్చి ముకుముడిగా దాడి చేయడం జరిగింది, ఇట్టి విషయాన్ని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య సంతోష్ నాయక్ మాట్లాడుతూ, ఈ ఇది ఆప్రజాస్వామీకం, ఇది సరైన పద్ధతి కాదు, మల్లన్న గారు ఏమైనా తప్పుగా మాట్లాడి ఉంటే దానికి పోలీస్ స్టేషన్లో ఉన్నాయి, న్యాయ స్థానాలు ఉన్నాయి, జ్యూడిషియల్ వ్యవస్థ ఉంది, నిజంగా అతను మాట్లాడింది తప్పయితే పోలీసులకు కంప్లైంట్ ఇచ్చి ఉండాలి కదా, అప్పుడు పోలీసు వాళ్ళు అతనిపై చట్టపరంగా చర్యలు తీసుకునేవారు, కానీ అలా చేయకుండా ల్యాండ్ ఆర్డర్ ని చేతిలో తీసుకొని ఇట్లా ఈ రౌడీయిజం చేస్తాం, దౌర్జన్యం గా తిరుగబడుతం అంటే తెలంగాణ సమాజానికి మీరు ఏం సమాధానం ఇవ్వగలుగుతున్నారు, క్యూ న్యూస్ ఆపీసు పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్న,ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధం,వ్యక్తి భావప్రకటన స్వేచ్ఛ ను హరించడమే,జీవించే హక్కును, మానవ హక్కుల ఉల్లంఘన చేయడమే అవుతుంది, ఇలా అందరూ కొట్టుకుంటూ పోతే రాష్ట్రంలో ఎవరు మిగలరు, రాజ్యాంగ నీ ఉల్లంఘించి దాడి చేసిన ప్రతి ఒక్కరిపై, దాడి చేపించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి, రాష్ట్రంలో అశాంతి భద్రతలను అదుపు చేయాలి, తర్వాత ఎవరు కూడా ఇలా చేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు

## వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డిని

## మర్యాదపూర్వకంగా కలిసిన.... సీనియర్ అడ్వకేట్ రామ్మోహన్ సాగర్

### సగరులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో కృషి చేయాలి



వనపర్తి వార్త మిర్రర్ ప్రతినిధి : వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన మిత్రుడు, క్లాస్మేట్స్ సీనియర్ అడ్వకేట్ రామ్మోహన్ సాగర్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే తో మాట్లాడుతూ ఈరోజు నూతనంగా వనపర్తి జిల్లా సగర సంఘం ఎన్నికలు జరిగాయని, వనపర్తి జిల్లా అధ్యక్షులుగా మోడల తిరుపతయ్య సగర, ప్రధాన కార్యదర్శిగా గొబ్బూరి చెన్రాయుడు సగర, కోశాధికారిగా గుంటి సత్యం సగర ఎన్నికయ్యారని ఎమ్మెల్యేకు తెలిపారు, వనపర్తి నియోజకవర్గంలో సగరులకు అందాల్సిన ప్రభుత్వ సంక్షేమ పథకాలని అందించాలని, వారి సమస్యలను పరిష్కరించాలని వారికి మీరు అండగా ఉండాలని ఎమ్మెల్యే మేఘారెడ్డిని కోరారు,



## ఏపి బీజేపీ మాజీ అధ్యక్షులు సోమువీర్రాజుకి ఘన సన్మానం

కల్వకుర్తి జూలై 13 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి నియోజకవర్గం మార్చాల పివి గార్డెన్ లో మాదారం గ్రామానికి చెందిన బందెల విజయలక్ష్మి ప్రతాప్ రెడ్డి ఆహ్వానం మేరకు బారసాల మరియు నామాకరణ మహోత్సవానికి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బిజెపి మాజీ అధ్యక్షులు, శాసనమండలి సభ్యులు బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు సోమువీర్రాజుతో బిజెపి నేత జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి మరియు బిజెపి నాయకులతో కలిసి పాల్గొనడం జరిగింది. తదనంతరం కల్వకుర్తి బిజెపి పార్టీ ఆఫీసుకు విచ్చేసిన సోమువీర్రాజుని బిజెపి పట్టణ అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్ ఆధ్వర్యంలో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మొగిలి దుర్గాప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్య కృష్ణ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు నరెడ్ల శేఖర్ రెడ్డి, ఉరుకొండ బిజెపి మండల అధ్యక్షులు రాజేందర్ గౌడ్, బీజేవైఎం తాలూకా ఇన్చార్జి మాయని రాజశేఖర్, బొల్గాం దివాకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు